**S-1-A**

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 6 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లోని ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 పార్ట్ - ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన : (24 మార్కులు)**

1. ఈ క్రింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1X8=8 మా ॥

ఒరులేయవి ........................................ కెల్లన్

(లేదా)

కుండ కుంభమన్న .................................... వినురవేమ.

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

జింక ఇంకా రొప్పుతూనే మెల్లగా గొంతు సవరించుకొని "నేను చిత్రాంగుణ్ణి" అన్నది. "ఒక వేటగాడు తరుముకుంటూ వచ్చాడు. నేను భయపడి ఇక్కడికి ఉరుక్కుంటూ వచ్చాను. వాడు నా పరుగు అందుకోలేకపోయాడు. నేను ఎటు పారిపోయి వచ్చానో తెలుసుకోలేక పోయాను. మీరిక్కడ దేవిడిలా కన్పించారు. మీరే నన్ను కాపాడాలి. మీతో స్నేహం చేసి, మీతోనే ఉంటాను. మీ స్నేహం నాకు కావాలి. కాదనకండి", అని వేడుకుంది.

P.T.O

ప్రశ్నలు :

2. జింక తన పేరేమని చెప్పింది.

3. ఎవరు వేగంగా పరుగెత్తారు ?

4. జింక వారిని ఏమని వేడుకొంది ?

5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

అదొక రోజు మధ్యాహ్నం వేళ. ఎండ తీవ్రంగా కాస్తోంది. ఆమండుటెండలో ఒక సన్యాసి కాలి నడకన వస్తూ, ఒక మిఠాయి దుకాణం ముందు కాసేపు సేదదీర్చుకోవటానికి నిలబడ్డాడు. దాహం వేస్తుందం వలన కాసిని మంచినీళ్ళు ఇమ్మని ఆ వ్యాపారిని అడిగాడు. దయామయుదు చైవభక్తిపరుడు అయిన ఆ వ్యాపారి కొన్ని మిఠాయిలను, చల్లని పానీయాన్ని ఆ సాధువుకు ఇచ్చాడు. ఆ సాధువు తృప్తిగా ఆ మిఠాయిలను ఆరగించి పానీయాన్ని త్రాగాడు.

ప్రశ్నలు :

6. సన్యాసి మిఠాయి దుకాణం ముందు ఎందుకు ఆగాడు ?

7. వ్యాపారి ఎటువంటివాడు ?

8. పైపేరాను బట్టి "అది ఏ కాలము" అని తెలుస్తోంది.

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

కేలూపుచు, తల ఊపుచు, గాలిదారులంట
మన జెండా మనదే వీరుల నెత్తురు పంట
కొత్త వేడి, కొత్త వాడి భరతావని నిండ
ఎత్తవేం ? ఎత్తు, ఎత్తు, ఆకాశం నిండా !

ప్రశ్నలు:

10. కేలు అనగా అర్థము ఏమిటి ?

11. మన జెండా దేనికి గుర్తు ?

12. ఆకాశం నిండా జెండా ఎత్తడమంటే నీవేమనుకొంటున్నావు ?

13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥

ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడc జూడ రుచుల జాడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ

ప్రశ్నలు :

14. "కప్పురంబు" అనగా అర్థం ఏమిటి ?

15. ఒకే రకంగా ఉండేవి ఏవి ?

16. "పుణ్య పురుషులు" అని ఎవరిని అనాలి ?

17. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత 36 మార్కులు

ఈ క్రింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×2=4 మా ॥

18. కవి మనం ఎలాంటి చోట ఉండవద్దన్నాడు ? ఎందుకు ?

19. "ఒరే పెద్దబ్బా" అని పాఠం రాసిన కవి గురించి వ్రాయండి.

ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×8=32 మా ॥

20. "ఎత్తండీ, ఎత్తరేం స్వాతంత్ర్యపు జెండా" అన్న కవి తన దేశం ఎలా ఉండాలని కోరుకుంటున్నాడు ?

(లేదా)

"నీ దగ్గర బాగా డబ్బులు ఉన్నాయనుకో" అప్పుడు ఇతరులకు ఎలా సహాయం చేస్తావు ?

21. చిత్రాంగుడు రాజభవనం నుంచి అడవికి ఎలా చేరాడు. సొంత వాక్యాలలో వ్రాయండి.

(లేదా)

మీరు పెద్ద వారైన తరువాత మీ తల్లిదండ్రులను ఎలా చూస్తారో వివరించండి.

22. విక్రమార్కుడి త్యాగాన్ని తెలిపే ఒక సంఘటనను తెల్పండి ?

**(లేదా)**

విక్రమార్కుడికి మంత్రం ఎవరు, ఎందుకు ఉపదేశించారు ?

23. మణిపూసలు పాఠం ఆధారంగా నీకు బాగా నచ్చిన నాలుగు నీతి వాక్యాలు రాయండి.

**(లేదా)**

స్నేహం గొప్పదనాన్ని తెలుపుతూ మిత్రునికి లేఖ వ్రాయండి.

Regd. No. [ ] **S-1-B** Marks : [ ]

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 6 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ............................................................ క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

---

**భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 × 1 = 20

24. కొత్త శాంతి, కొత్త <u>కాంతి</u> భరతావని నిండ (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) వెలుగు బి) కలుగు సి) నలుగు డి) పులుగు

25. ఎలుక <u>కలుగు</u>లోనికి దూరింది. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) ఉపాయం, బి) కన్నం సి) చెట్టు డి) బాట

26. సమాజంలో ------ <u>ధనిక</u> భేదాలు కన్పించకూడదు. (వ్యతిరేకపదాన్ని గుర్తించండి) [ ]

ఎ) వృద్ధ బి) అంధులు సి) పేద డి) రోగులు

27. మనం ప్రపంచ <u>శాంతి</u> ని కోరాలేగాని ------ ని కోరకూడదు. (వ్యతిరేకపదాన్ని గుర్తించండి) [ ]

ఎ) విశ్రాంతి బి) విక్రాంతి సి) ప్రశాంతి డి) అశాంతి

P.T.O

28. కాకి, తాబేలు, ఎలుకల సఖ్యత గొప్పది. ఇప్పుడు వాటికి జింకతో నెయ్యం కుదిరింది. (సమానార్థక పదాలు గుర్తించండి) [ ]

ఎ) నెయ్యం, శాంతి బి) సఖ్యత, శత్రువు

సి) నెయ్యము, సఖ్యత డి) మిత్రుడు, ఎలుక

29. కుండ కుంభమన్న కొండ పర్వతమన్న (పర్యాయపదాలు గుర్తించండి) [ ]

ఎ) కొలను, కుండ బి) కుంభం, సరస్సు

సి) కుండ, కుంభం డి) పర్వతం, కుండ

30. దేశ భాషలందు తెలుగు లెస్స (వికృతి పదం గుర్తించండి) [ ]

ఎ) బాగు బి) బస సి) దెస డి) లెస

31. ఆకసంలో పక్షులు ఎగురుతున్నాయి. (ప్రకృతిని గుర్తించండి) [ ]

ఎ) అకాశం బి) అకసం సి) ఆకాశం డి) ఆకాసం

32. ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే దానిని ఏ అక్షరం అంటారు ? [ ]

ఎ) ద్విత్వాక్షరం బి) దీర్ఘాక్షరం సి) సరళాక్షరం డి) సంయుక్తాక్షరం

33. ఈ క్రింది అక్షరాలలో "చవర్గానికి" చెందిన అక్షరాన్ని గుర్తించండి. [ ]

ఎ) ఘ బి) ట సి) జ డి) త

34. క నుంచి హ వరకు ఉన్న అక్షరాలను ఏమంటారు. [ ]

ఎ) అచ్చులు బి) హల్లులు

సి) ఉభయాక్షరములు డి) ద్విత్వము

35. రాముడు మంచి బాలుడు (ఇది ఏ విభక్తి ప్రత్యయము) [ ]

ఎ) ప్రథమా విభక్తి బి) చతుర్థీ విభక్తి

సి) ద్వితీయా విభక్తి డి) తృతీయా విభక్తి

36. నామవాచకమునకు లేదా సర్వనామానికి ఉన్న గుణాన్ని తెలిపే పదాన్ని ఏమంటారు. [ ]

ఎ) క్రియ బి) విశేషణం

సి) అవ్యయము డి) భాషాభాగము

37. జింక పరుగెత్తుకుంటూ వచ్చింది (ఇది ఏ భాషాభాగము) [ ]

ఎ) అవ్యయము బి) క్రియ సి) విశేషణము డి) సర్వనామము

38. పాండవులు అడవికి వెళ్ళారు. (ఇది ఎటువంటి వాక్యము) [ ]

ఎ) సమాపక వాక్యం బి) సంశ్లిష్ట వాక్యం

సి) సంయుక్త వాక్యం డి) సామాన్య వాక్యం

39. ఉదయ్ భోజనం చేసి సినిమాకు వెళ్ళాడు (ఇది ఏ రకమైన వాక్యం) [ ]

ఎ) మహావాక్యము బి) సామాన్య వాక్యము

సి) సంశ్లిష్ట వాక్యము డి) సంయుక్త వాక్యము

40. నా దగ్గర **చాలినంత** ధనం ఉంది. (విడదీసిన పదం గుర్తించండి) [ ]

ఎ) చాలు + అంత బి) చాలిన + అంత

సి) చాలినం + అంత డి) చాలు + నంత

41. పోయేది + ఎట్లా (సంధి చేసిన పదం గుర్తించండి) [ ]

ఎ) పోయెదిట్ల బి) పోవునెట్లు

సి) పోయేదెట్లా డి) పోయెదట్ల

42. జరుగుబాటు : (సొంత వాక్యం రాయండి)

______________________________________________

______________________________________________

43. గబుక్కున : (సొంత వాక్యం వ్రాయండి)

______________________________________________

______________________________________________